ఉప్పల్ రామంతాపూర్ వెళ్లే దారిలో మురికి గుంట.

ఈ మురుగుకు శాశ్వత పరిష్కారం లేదా?

రామంతాపూర్,సెప్టెంబర్ 29:: ఉప్పల్ నుంచి రామంతాపూర్ వెళ్లే ప్రధాన దారిలో మోడ్రన్ బేకరీ పక్కన పెట్రోల్ బంక్ ఎదురుగా మురికి గుంట దుర్వాన వెదజల్లుతుంది. వర్షం పడిందంటే చాలు రోడ్డంతా మురుగునీరే. జీవనదిలా పారుతూ ఉంటుంది. అధికారులకు ఈ మురికి నీరు గుంట కనడడం లేదా అని వాహనదారులు విమర్శిస్తున్నారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గారు వెంటనే స్పందించి మురికి నీరు గుంటకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

స్మారక పురస్కార సభలో ప్రముఖులను సన్మానించిన నిర్వాహకులు

ప్రముఖులకు సన్మానం

రామంతాపూర్,సెప్టెంబర్ 29: మల్లికార్జున పండితారాధ్య అంబయ్య సిద్ధాంతి స్మారక పురస్కార సభ నగరంలో ఘనంగా నిర్వహించారు. నిర్మల సిద్ధరామేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఇందులో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన ప్రముఖులను ఘనంగా సన్మానించారు. ఇందులో జ్యోతిష్యంలో విస్తృతమైన సేవలందించిన సాగి కమలాకర్ శర్మ,కు ఆధ్యాత్మిక,సమాజసేవలందించిన సాగి మనోహరి,పెన్నా మధుసూదన్ లను ఘనంగా శాలువాతో సన్మానం,నగదు, ప్రశంసా పత్రం అంజేశారు.అనంతరం ముదిగొండ అమర్నాథ్ శర్మ,ముదిగొండ విశ్వప్రసాద్,ముదిగొండ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంబయ్య సిద్ధాంతి పేరున స్మారక పురస్కార సభలో ప్రముఖులను గౌరవించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మట్టిని తరలిస్తున్న లారీలు సీజ్

సీజ్ చేసిన లారీ

కీసర, సెప్టెంబర్ 29: అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు లారీలను సీజ్ చేశామని సీఐ వెంకటయ్య తెలిపారు. మండలంలోని భోగారంలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాల వెనుకభాగంలో రాఘవ డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్‌కు సంబంధించి లారీలు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ విషయంపై ఎస్ఎఫ్ఎనగర్ కాలనీ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటనా స్థలంలో మట్టిని తరలిస్తున్న నాలుగు లారీలను పట్టుకొని సీజ్ చేసినట్లు సీఐ వెంకటయ్య తెలిపారు.

ఆకట్టుకున్న భరతనాట్యం

రామంతాపూర్,సెప్టెంబర్ 29: ఉప్పల్ మినీ శిల్పారామంలో శిల్పావనకృతి,రామంలోనర్తనం ఆర్ట్స్ కుమారివర్షిణి శిష్యబృందంచే నిర్వహించిన భరతనాట్యం ఆహుతులను ఆకట్టుకుంది. పుష్పాంజలి,గజవదన,బేడువే, అలరింపు,అనందనర్తన,గణపతిమ్, షడాక్షరం,భోశంభో,బ్రహ్మమొక్కటే,మహిషాసురమర్ధిని,మొదలగు కీర్తనలు ఆలరించాయి.ప్రణవి,నవ్య, చారులత,సంజీవిని,వైభవి,ఆర్య,గౌతమి.మనస్విని, భువనకృతి, అక్షర,ఆజ్ఞ,శ్రీవాణి పాల్గొన్నారు.

శిల్పారామంలో చిన్నారుల భరతనాట్య భంగిమ

జిల్లా గొర్రె కాపరుల సంఘం కన్వీనర్‌గా సురేశ్

సురేశ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న బీజేపీ నాయకులు

కీసర, సెప్టెంబర్ 29: మేడ్చల్ జిల్లా గొర్రె కాపరుల సంఘం సేల్ కన్వీనర్‌గా గోధుమకుంటకు చెందిన చీరసురేశ్ నియమితులయ్యారు. ఆదివారం మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రంరెడ్డి గారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన చీర సురేశ్ కురుమ మాట్లాడుతూ గొల్ల కురుమలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి పరిష్కారిస్తామన్నారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, కృష్ణయాదవ్, అశోక్, చంద్రశేఖర్‌గౌడ్, ఐలయ్య, కృష్ణ పాల్గొన్నారు.

కాలనీ కార్యవర్గం ఎన్నిక

బోడుప్పల్, సెప్టెంబర్29: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీమణికంఠనగర్ కాలనీ నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాలనీ చీఫ్ అడ్వజర్ పులకండ్ల జంగారెడ్డి తెలిపారు. అధ్యక్షులుగా పులకండ్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకన్న, పెంచల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్,దుర్గాప్రసాద్, కోశాధికారిగా వెంకట్రామిరెడ్డి,సాంస్కృతిక , క్రీడాశాఖ కార్యదర్శిగా సంతోష్‌రెడ్డి,సంఘటన కార్యదర్శిగా రాజశేఖర్‌రెడ్డి,లీగల్ అడ్వజర్‌గా హరీశ్వర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వీరేశం, అశోక్‌రెడ్డి, వేణుగోపాల్‌గుప్త, బాలాజీ, ప్రవీణ్‌లు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

హెడ్మాస్టర్‌కు సన్మానం

కాప్రా: కుషాయిగూడ జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ పోలీసు రంగారెడ్డి పదవీవిరమణ కార్యక్రమంలో శనివారం నాగారంలోని శివసాయి గార్డెన్‌లో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పాల్గొని రంగారెడ్డిని ఘనంగా సన్మానించారు.

కార్యవర్గం ఎన్నిక

కాప్రా, సెప్టెంబర్ 29: కాప్రా ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చర్లపల్లిలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ప్రింట్ మీడియా విలేకరుల సమావేశంలో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యు. శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులుగా ఆదిమూలం శ్రీనివాస్, ఎండీ అక్బర్, ప్రధాన కార్యదర్శిగా వేముల శంకర్, కోశాధికారిగా నర్సింంగ్‌గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా డి.సురేష్, శ్రీనివాస్‌యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం.మల్లేష్, సలహాదారులుగా జ్యోతిర్మయీచారి, సహదేవచారి, కే.సత్యనారాయణ, కేసీ మోహన్, విజయ్, కడియాల రమేష్, సీర శ్రీనివాస్, శ్రీనివాసరావు, బెలిదే అశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో టీయుడబ్లుజే (ఐజేయు) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి, జర్నలిస్టు సంఘాల నాయకులు మెరుగు చంద్రమోహన్, ఇతర నాయకులు ఏ భాస్కర్‌రెడ్డి, గడ్డమీది బాలరాజుగౌడ్, బాల్‌రెడ్డి ,వెంకట్, సాంబా తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, సెప్టెంబర్ 29: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్నినిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగ లింగంశర్మ తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

కాప్రా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆయన నివాసంలో కాప్రాసర్కిల్ నూతన ఈఈ నాగేందర్, డీఈఈ బాలకృష్ణ, ఏఈ సృజన్, కాప్రాసర్కిల్ నుంచి ఉప్పల్ సర్కిల్‌కు బదిలీ అయిన ఈఈ హరిలాల్ ఆదివారం కలిసి కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛంఅందజేసి శాలువాతో సత్కరించారు.

ప్రతిగల్లీలో అభివృద్ధి పనులు చేపడుతాం..

16వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 29: ప్రతిగల్లీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ 16వ వార్డు రాజ్‌సుఖ్ నగర్ కాలనీలో రూ. 7 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ ఆలయంలో 3నుంచి దేవి నవరాత్రి ఉత్సవాలు

ఘట్‌కేసర్,సెప్టెంబర్29: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని శ్రీగాయత్రిదేవి ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 12 వరకు దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి కార్తిక్ శర్మ తెలిపారు.గాయత్రి తత్త్వానందబుషి దంపతుల ఆధ్వర్యంలో శ్రీమాతాసేవాశ్రమం ట్రస్టుబోర్డు సభ్యుల సహకారంతో ఈ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

ఘట్‌కేసర్,సెప్టెంబర్29: పోచారం మున్సిపాలిటీ 5వ వార్డులోని సాయిగణేశ్ నగర్‌లో దాతల సహకారంతో డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను ఆదివారం చైర్మన్ కొండల్‌రెడ్డి ప్రారంభించారు. 45మీటర్ల పొడవుతో ఒక లక్షా ఇరవైవేల వ్యయంతో ఈ పనులను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పోచారం మున్సిపాలిటీ సాయి గణేశ్ నగర్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

అల్లుకున్న నిర్లక్ష్యం

రామంతాపూర్‌లోని వాసవినగర్‌లో విద్యుత్ తీగలకు ఇలా తీగజాతి మొక్క అల్లుకుంది. దీంతో విద్యుత్ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. అధికారులు పట్టించుకొని కరెంట్ తీగలకు అల్లుకున్న తీగజాతి మొక్కను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

నాగారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 1994-95 పూర్వ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు విజయకుమార్,దయానంద్‌రెడ్డి,పుష్పలత,పెట్టారెడ్డిలకు పాదాభివందనం చేసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు నెమరువేసుకున్నారు. -మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 29

విజయవాడకు వెళ్లే ప్రయాణికులకు శుభవార్త

సుల్తాన్ బజార్, సెప్టెంబర్ 29: ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా టీఎస్ఆర్టీసీ నిరంతరం కృషి చేస్తున్నదని రంగారెడ్డి రీజియన్ రీజినల్ మేనేజర్ శ్రీలత ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పటాన్‌చెరువు, బీహెచ్ఈఎల్, రామచంద్రాపురం నుంచి విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులకు ఆమె శుభవార్తను తెలిపారు. బీహెచ్ఈఎల్ డిపో నుంచి నూతనంగా ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ వెళ్లేందుకు నూతనంగా రెండు ఈ-గరుడ బస్సులను సోమవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఆమె వివరించారు. ఈ నూతన బస్సులు రామచంద్రాపురం, బీరంగూడ, చందానగర్, మియాపూర్, నిజాంపేట్ క్రాస్‌రోడ్స్,హౌసింగ్‌బోర్డు మీదుగా జేఎన్టీయూ, రైతుబజార్, మలేషియా టౌన్‌షిప్, శిల్పారామం, సైబర్ టవర్స్, మై హోమ్ భూజా, సైబరాబాద్ కమిషనరేట్, టెలీకాంనగర్ మీదుగా ఓఆర్ఆర్ నుంచి విజయవాడ వెళ్లుతాయన్నారు.దీంతో విజయవాడ వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్‌జామ్ నుంచి బయటపడే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు రాత్రి 9.30 గంటలకు, 10.30 గంటలకు రామచంద్రాపురం నుంచి ఈ బస్సులు బయలుదేరుతాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

దుండిగల్, సెప్టెంబర్ 29:ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్)అన్నారు. జీహెచ్ఎంసీ పరిధి, (125)గాజులరామారం డివిజన్ పరిధిలోని, మిథిలానగర్ కాలనీవాసులు ఆదివారం కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

పార్కును ప్రారంభించిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తదితరులు

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 29: వినాయక నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. డివిజన్‌లో తూర్పుఆనంద్‌బాగ్‌లో సుమారు రూ.11లక్షల నిధులతో పార్కును అభివృద్ధి చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న ఎలాంటి సమస్యలున్నా నా దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

కీసరలో రోడ్లను శుభ్రంచేస్తున్న బీజేపీ నాయకులు

కీసర, సెప్టెంబర్ 29: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సూచించారు. కీసరలో బీజేపీ సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ సేవాపక్షం జిల్లా కన్వీనర్ సుధాకర్ పర్యవేక్షణలో ఆదివారం కీసరలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షులు మల్లేశ్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాగారం కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

మహిళా మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధిగా సరితారావు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29: మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ నుంచి తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధికార ప్రతినిధిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. సరితారావు గతంలో మేడ్చల్ జిల్లా రూరల్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీకి పలు సేవలు అందించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలను సంఘటితం చేయడంలో క్రియాశీలకంగా పని చేయడాన్ని పార్టీ రాష్ట్ర కమిటీ గుర్తించిందని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

హోమియోవైద్య శిబిరానికి స్పందన

వైద్య పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్లు

బోడుప్పల్, సెప్టెంబర్29: నేషనల్ ఆయూష్‌మిషన్, ఆయూష్‌గ్రామ్ ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని జేఎస్‌పీఎస్ రామంతాపూర్ ఆధ్వర్యంలో చెంగిచర్లలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్‌గౌడ్ హాజరై ప్రారంభించారు. స్థానికులనుంచి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అనీల్‌కుమార్, శ్రీజ, సుప్రియ, నరేందర్, ప్రత్యూష, సాయితేజ,వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతంగా స్కాలర్‌షిప్ టెస్ట్

స్కాలర్‌షిప్ టెస్టును పరిశీలిస్తున్న అకాడమీ నిర్వాహకురాలు బాలలత

చిక్కడపల్లి: సివిల్స్ తమ లక్ష్యంగా పెట్టుకున్న గ్రామీణ ప్రాంత యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, టైలరో ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఆదివారం స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించారు. సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలలత మాట్లాడుతూ ఈ టెస్టులో సుమారు 2500 మంది హాజరయ్యారని, టాప్ 10 విజేతలకు తమ అకాడమీలో ఉచితంగా సివిల్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా టాప్ 100 వచ్చిన వారికి ఉచితంగా సివిల్స్ మెటీరియల్స్‌ను అందిస్తామని తెలిపారు. ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు తమ లక్ష్యాన్ని చేరుకోడంలో తమ వంతు వారికి ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆమె తెలిపారు.

రాష్ట్రపతి నిలయంలో కళా మహోత్సవ్

కళా మహోత్సవ్ వేడుకల్లో ఏర్పాటు చేసిన స్టాల్స్

బొల్లారం, సెప్టెంబర్ 29: బొల్లారం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్ ప్రదర్శనకు మొదటి రోజు సందర్శకులను ఆకర్షించింది. దేశంలో ఈశాన్య రాష్ట్రాల సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన సంస్కృతిని పురస్కరించుకొని కలర్స్ ఆఫ్ ది నార్త్ ఈస్ట్ అనే పేరుతో ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనతో ప్రారంభించినట్లు నిలయం అధికారి రజనీప్రియ వెల్లడించారు. 8 రాష్ట్రాల నుంచి సంప్రదాయ నృత్య రూపాలను, నృత్య కళాకారులు అలరించారు. హస్తకళలను వీక్షించడానికి ప్రజలు విచ్చేశారు. ప్రధానంగా తామర పట్టు నేయడం, కుండలు, బుట్టలు అల్లిక వంటి స్వదేశీ క్రాఫ్ట్స్ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలు అక్టోబర్ 6వరకు కొనసాగుతాయని రజనీప్రియ తెలిపారు.

కీసరలో క్రికెట్ పోటీలకు కూకట్‌పల్లి జోనల్ విద్యార్థులు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో కీసర మండలంలోని టీజీఆర్ స్పోర్ట్స్ క్రీడా మైదానంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్న సందర్భంగా కూకట్‌పల్లి జోనల్ క్రికెట్ జట్టుకు ఎంపికైన విద్యార్థులు పోటీలో తలపడనున్నారు. సోమవారం అండర్-14 విభాగంలో కూకట్‌పల్లి జోనల్ విద్యార్థులు పాల్గొననున్నారు. జోనల్ పోటీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా క్రీడలకు ఎంపిక చేస్తారని జోనల్ క్రీడా కార్యదర్శి యాదయ్య పేర్కొన్నారు. - బాలానగర్

3 నుంచి దాండియా మస్తీ-2024

మాదాపూర్, సెప్టెంబర్ 29: కొండాపూర్‌లోని మాయా లగ్జరీ కన్వెన్షన్ సెంటర్‌లో అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న దాండియా మస్తీ-2024 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా దేవర ఫేం నటీ బిందు సూతక్కి విచ్చేసి జాంటీ హ్యాట్ ఈవెంట్స్ ఫౌండర్ దీపికా బాజిరెడ్డి హాజరై ఘనంగా నిర్వహించారు. ఇందులో డీజే ప్రదర్శనలు, ఆకర్షణీయమైన ప్రత్యక్ష ధోల్ ప్రదర్శన, విభిన్న శ్రేణి ఫుడ్ స్టాల్స్ నగర యువతకు ప్రత్యేకంగా ఆకర్షించనున్నాయి.